# స్కందోపనిషత్తు

– బ్రహ్మశ్రీ మంగిపూడి వేంకట శాస్త్రి

**ఉపోద్ఘాతము :**

ఈ స్కందోపనిషద్ శ్రీకృష్ణయజుర్వేద సామాన్య ఉపనిషద్ అయి ఉన్నది. శివకేశవ అభేదము ఇందులో చెప్పబడినది. శ్రీనృసింహుని కృపాకటాక్ష విశేషముచేత సుబ్రహ్మణ్యస్వామి ఆత్మజ్ఞానమును ఏ విధంగా పొందడము జరిగినది అనే విషయం ఈ ఉపనిషద్ద్వారా తెలుకోదగినది. నృసింహుని యొక్క ఉపాసనా విధానం. మరియు ఫలము దీనియందు చెప్పబడినది. ఈ ఉపనిషత్ని పారాయణ చేసినా కూడా నృసింహానుగ్రహం సిద్ధిస్తుంది. అనంతరం యథాశక్తి అనువాదం.

హేనృసింహదేవా – నీ యొక్క కరుణచేత నేను పరమాత్మస్వరూపమును మరియు దానితో అభేదమైన వాడిని అనే అనుభూతిని పొందాను. ఇంతకంటే పొందదగినది ఏముంటుంది. ఇంత వరకు అంతఃకరణము యొక్క విజృంభణచేత నా యొక్క సచ్చిదానందస్థితిని నేను తెలుసుకోలేకపోయాను. ఎపుడైతే అహంకారమును వీడి నా యొక్క చిత్తము హరిలో లయించినదో (అభేదస్థితిని పొందానో హరితో) అప్పుడు హరి వలే నేను కూడా పుట్టుకచావులేనివాడిని (అజుడను అచ్యుతుడను) అని ఎరిగాను. మెలుకువ వచ్చినతరువాత స్వప్నములో జరిగినవి ఏవీ సత్యముకావు అని ఏవిధంగా అనుభవము అగునో అట్లే నేను కూడా ఈ చరాచరజగత్తు అంతయూ మిథ్యయే అని ఎరుగుచున్నాను. వడ్లు, బియ్యము రెండూ ఒకటి కావు. కానీ వడ్లగింజలో బియ్యపుగింజ ఉన్నట్లే జీవుడిలో పరమాత్మని గూఢంగా ఉన్నాడు. ఊక తొలగిస్తే వడ్లగింజలో బియ్యపుగింజ ఉన్నట్లే అజ్ఞానం తొలగితే జీవుడు తానే ఈశ్వరుడు అనే

అనుభూతిని పొందుచున్నాడు. శివుడు విష్ణురూపుడుగా ఉన్నాడు. విష్ణువే శివరూపుడిగా ఉన్నాడు. ఇద్దరిలో ఎట్టి భేదములేదు. ఎందుకంటే శివుని హృదయం విష్ణుమయమై ఉన్నది. విష్ణువుయొక్క హృదయం శివమయమై ఉన్నది.

కావున ఇద్దరిలోను ఎట్టిభేదములేదు. అట్టి అభేదదర్శనం చేతనే నాకు క్షేమము కలుగుతుంది. ఈ దేహమే నేను అనే అజ్ఞానము ఎప్పుడైతే పోయిందో అప్పుడే ఈ దేహమునందుగల ఆత్మస్వరూపము నిర్మలము అనంతము అనే ఎరుక నాకు కలిగింది. కనుక, ఈ దేహము కూడా పూజనీయమే! ఎందుచేత అనగా ఈ ప్రపంచంలో రెండవదిలేదు, ఉన్నది అంతా కూడా సచ్చిదానందస్వరూపమైన శుద్ధబ్రహ్మమే కనుక ఈ దేహము కూడా బ్రహ్మస్వరూపమే కావున పూజనీయతను పొంది ఉంది. **“శరీరమాద్యంఖలుధర్మసాధనం”** అని ఉన్నది. కావున మోక్షప్రాప్తికి శరీరము ముఖ్యసాధనమై ఉన్నది. కావున ఈ దేహము అనే సాధనముద్వారా అజ్ఞానమును పోగొట్టుకొనవచ్చును. శరీరమేలేని యెడల మోక్షసాధనకు పనిముట్టులేనట్టుకదా?

కావుననే దేహమును దేవాలయముతో పోల్చారు. ఈ దేహమునందుగల పరమాత్మయే నేను తప్ప కేవలం దేహము నేను కాను అనే విషయం ఎరుగవలెను. దేహము పుట్టినది కావున నశించునది. ఆత్మ పుట్టలేదు కావున నశించదు అనే విషయమును ఎల్లప్పుడు ధ్యానం చేయవలెను. మనస్సునందలి మలమును పొగొట్టుకొనుటకూ స్నానముగా చెప్పబడినది. కావున అట్టిస్నానమును ఆచరించాలి. ఇంద్రియనిగ్రహమును సాధించాలి. దేహము నిలబడుటకు మాత్రమే భిక్షను స్వీకరించాలి. ఎల్లప్పుడూ బ్రహ్మవిచారము అనే అమృతం త్రాగాలి ఏకాంతవాసిగా ఉంటూ నిరంతరం శీతోష్ణాది సుఖదుఃఖాది ద్వంద్వములను లక్ష్యపెట్టక అంతా ఆ నరసింహస్వామియే అనే అద్వైతభావనను పెంచుకొనవలెను.

అట్లు భ్రమరకీట న్యాయముగా(తుమ్మెదకు సంతానములేదు అందుకు తుమ్మెద ఒక పురుగును ఒక చోట బంధించి నిరంతరం ఝుంకారము చేయును. కొన్ని రోజులకు ఆ పురుగు తుమ్మెదగా మారిపోతుంది.) సాధకుడు కూడా నిత్యుడు. సనాతనుడు అయిన పరమాత్మగా తనను తాను అనుభవపూర్వకముగా ఎరిగినవాడై ఈ లోకములోనే ముక్తిని పొందుతాడు. అనే ఈ సదుపదేశమును బ్రహ్మ, విష్ణు, మహేశ్వరరూపుడివైన ఓ నృసింహదేవా నీ కటాక్షమున అచిన్త్యము, అవ్యక్తము, అనన్తము, అవ్యయము అయిన, ఆ బ్రహ్మపదార్థము నేనే అనే జ్ఞానమును నీ కటాక్షమువలన పొందటము వలన జీవభావనను పోగొట్టుకొని బ్రహ్మభావనయందే సుఖంగా ఉన్నాను.

స్వస్తి

# స్కందోపనిషత్

శ్లో. యత్రాసంభవతాం యాతి స్వాతిరిక్తభిదాతతిః ।
సంవిన్మాత్రం పరం బ్రహ్మ తత్స్వమాత్రం విజృంభతే ॥

ఓం సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై ।
తేజస్వి నావధీతమస్తు మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ కృష్ణయజుర్వేదీయ స్కందోపనిషత్ ప్రారంభః**

అచ్యుతోఽస్మి మహాదేవ తవ కారుణ్యలేశతః ।
విజ్ఞానఘన ఏవాస్మి శివోఽస్మి కిమతః పరం ॥ ॥ 1 ॥

న నిజం నిజవద్భాతి అంతఃకరణజృంభణాత్ ।
అంతఃకరణనాశేన సంవిన్మాత్రస్థితో హరిః ॥ ॥ 2 ॥

సంవిన్మాత్రస్థితశ్చాహమజోఽస్మి కిమతః పరం ।
వ్యతిరిక్తం జడం సర్వం స్వప్నవచ్చ వినశ్యతి ॥ ॥ 3 ॥

చిజ్జడానాం తు యో ద్రష్టా సోఽచ్యుతో జ్ఞానవిగ్రహః ।
స ఏవ హి మహాదేవః స ఏవ హి మహాహరిః ॥ ॥ 4 ॥

స ఏవ హి జ్యోతిషాం జ్యోతిః స ఏవ పరమేశ్వరః ।
స ఏవ హి పరం బ్రహ్మ తద్బ్రహ్మాహం న సంశయః ॥ ॥ 5॥

జీవః శివః శివో జీవః స జీవః కేవలః శివః ।
తుషేణ బద్ధో వ్రీహిః స్యాత్తుషాభావేన తండులః ॥ ॥ 6 ॥

ఏవం బద్ధస్తథా జీవః కర్మనాశే సదాశివః ।
పాశబద్ధస్తథా జీవః పాశముక్తః సదాశివః ॥ ॥ 7 ॥

శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే ।
శివస్య హృదయం విష్ణుః విష్ణోశ్చ హృదయం శివః ॥ ॥ 8 ॥

యథా శివమయో విష్ణురేవం విష్ణుమయః శివః ।
యథాంతరం న పశ్యామి తథా మే స్వస్తిరాయుషి ॥ ॥ 9 ॥

యథాంతరం న భేదాః స్యుః శివకేశవయోస్తథా ।
దేహో దేవాలయః ప్రోక్తః స జీవః కేవలః శివః ॥ ॥ 10 ॥

త్యజేదజ్ఞాననిర్మాల్యం సోఽహంభావేన పూజయేత్ ।
అభేదదర్శనం జ్ఞానం ధ్యానం నిర్విషయం మనః ।

స్నానం మనోమలత్యాగః శౌచమింద్రియనిగ్రహః ॥ ॥ 11 ॥

బ్రహ్మామృతం పిబేద్భైక్ష్యమాచరేద్దేహరక్షణే ।
వసేదేకాంతికో భూత్వా చైకాంతే ద్వైతవర్జితే ।
ఇత్యేవమాచరేద్ధీమాన్స ఏవం ముక్తిమాప్నుయాత్ ॥ ॥ 12 ॥

శ్రీపరమధామ్నే స్వస్తి చిరాయుష్యోన్నమ ఇతి ।
విరించినారాయణశంకరాత్మకం నృసింహ దేవేశ తవ ప్రసాదతః ।
అచింత్యమవ్యక్తమనంతమవ్యయం వేదాత్మకం
బ్రహ్మ నిజం విజానతే ॥ ॥ 13 ॥

తద్విష్ణోః పరమం పదం సదా పశ్యంతి సూరయః ।
దివీవ చక్షురాతతం ॥ ॥ 14 ॥

తద్విప్రాసో విపన్యవో జాగృవాంసః సమింధతే । విష్ణోర్యత్పరమం పదం । ఇత్యేతన్నిర్వాణానుశాసనమితి వేదానుశాసనమిత్యుపనిషత్ ॥

ఓం సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై ।
తేజస్వి నావధీతమస్తు మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి కృష్ణయజుర్వేదీయ స్కందోపనిషత్సమాప్తః**